Tongues: Past, Present, and Future
Telugu (India)

# బాషలు: గతము వర్తమానము, భవిష్యత్తు

అనేక సంవత్సరాలుగా నమ్మకముగా సమర్పించుకొనిన ప్రజలు అనుభవంచి అనుకొనినది వారు పరలోకపు తండ్రి ఆత్మచే ఆవరించబడినారని ఇంకయు అనుకొనునది ఏమనగా అపో.కా.24 లో చెప్పబడిన భాషల సాక్షము కల్గి ఉన్నారని.

ఈ దినములలోను అనేకులు మాకు భాషలు మాట్లాడు శక్తి పొంది ఉన్నామని అనుకొని ప్రవర్తిస్తు ఉంటారు. అపోస్తలుల కార్యములో మాట్లాడిన భాషలు మాట్లాడుచున్నారా? లేక మాట్లాడుచున్నట్లు అనుకొనుచు ఉన్నారా ? లేక సంపూర్ణముగా
వేరొక విధమా?

మనము పురాతన సమయములలో జరిగిన విధానము గమనించుదాము. ఏ విధముగా అగ్ని గుర్తులు, శబ్దములు మరియు బలమైన గాలి పరలోకము నుండి వచ్చి గది అంతయు నిండి పోయెది. ఆ సమయము పడిపోయిన కాలు చేతులు స్వస్థత పొందినది. ఆ సమయము గుడ్డివాని నేత్రములు తెరవబడినది, ఆ సమయము చెవిటి వారు స్వస్థత చెంది శబ్దమును వినగలుగెను.

**ఆ సమయమున యావే ఆత్మ బలముగాపని చేసినది. ఆ సమయము తిరిగి రావాలి.**

## యావే ఆత్మ అపోస్తలుల సమయములో

దాదాపు 1900 సంవత్సరముల క్రితము యాషువ సమాధిలో నుండి 3 రాత్రులు 3 పగల్లు పిదప సమాధి నుండి
లేచి పరలోకమునకు ఆరోహణమాయెను. తను వాగ్దానము చేసిన రీతిగానే యావే ఆత్మను (ఆదరణకర్తను) పంపెను.

హెబ్రిలో ఇట్టి ఆత్మను రూఆక్ .హ.ఖోడేష్ అంటారు. ఈ పదమును అనేక బైబిలులో పరిశుద్దాత్మగా తర్జుమా చేసిరి.ఇది మనుష్యుల ఆత్మకన్నా భిన్నమైనది. ఈ దినములలో ఉన్న ఆత్మ కన్నా బిన్నమైనది. (( 11 కొరంథి. 4:4)).

ఖోడేష్ భావము ప్రత్యేకము , నిజముగా యావే ఆత్మ ప్రత్యేకమైన ఆత్మ.

కేవలము శేషింపబడినవారు ఏర్పరచ బడినవారు కొంత ఆత్మ ఈ దినములలో పొంది యున్నారు. యావే ఆత్మ అనగా ఆయనలోని భాగము. ఆయన స్వబావము,ఆయన శక్తి. ఆయన వేరు ఆయన ఆత్మ వేరు కాదు , గోస్ట్ కాదు. అది పోయబడును యావే మాట్లాడగలడు. ఆయన ఆత్మ ద్వారా, అది పొందిన వారితో మాట్లాడును. అంటే భాషలతో మాట్లాడడమా?

భాషలతో మాట్లాడడము ప్రవచనార్థమైన గుర్తు యెషయా 28:11 12. అపోస్తలుల దినములలో సంభవించెను. అన్య భాషలు మాట్లాడు జనుల ద్వారాను. పరజనులు పెదవుల ద్వారాను. ఈ జనులుతో మాటలాడుదును. అప్పటికైనను వారు నా మాట వినక పోదురు . అని ప్రభువు చెప్పుచున్నాడని ధర్మశాస్త్రములో వ్రాయబడి యున్నది. 1 కొరంధి 14:21.

## అన్య భాషలు అనగా ఏమి ?
## అన్య భాషలు, నాలుకలు గూర్చి లేఖనాలు వివరించునది.

నాలుకలు (అన్యభాషలు) మరియు భాషలు రెండును ఒకటే అని లేఖనాలు చెప్పు చున్నది. బైబిలులో నాలుక అని సంభోధంచునప్పుడు శారీరిక నాలుక లేక భాష అయిన కావచ్చును ఈ సూత్రము నాలుకలుకును కలదు.శారీరిక పెదవులు లేక భోష కావచ్చును. వీరి నుండి సముద్రతీరమందుండిన జనములు వ్యాపించెను. వారి వారి జాతుల ప్రకారము వారి వారి భాషల ప్రకారము వారి వారి వంశముల ప్రకారము ఆయా దేశములోకి వారు వేరైపోయిరి.

ఇతర దేశముల భాషలపై వచనములు చూడగలము ఇప్పుడు ఈ వచనమును పరీక్షించండి - దప్పిచేత చంటిపిల్ల వాని నాలుక వాని అంగిటికి అంటుకొనును. విలాప వాక్యములు 4:4.

గనుక పై వచనముల ప్రకారము భాష అయన లేక నాలుక అయిన ఒకటే.

ఆంగ్లములో 1611లో వారు పాత ఇంగ్లిష్ భాషను వాడుచు నాలుకా అని తర్జుమా చేసిరి. వాస్తవానికి అది భాష అయి ఉండ వలెను. కొన్ని వచనములు చదువండి అపో.కా. 2:4,8,11; 1 కొరంధి. 14:24 5, 9, 21,22. ఎందుచేత అపోస్తలుల కార్యములు కొరింథియుల పత్రిక కంటే సులువుగా అర్థము చేసు కొనగలము. మనకు తెలుసు అపోస్తలుల కార్యములు లూక గారు వ్రాసెను, కొరింథీయులు పౌలు ద్వార వ్రాయబడెను అని.

1 పేతురు 3:16 పేతురు అనేది పౌలు భోదలు అంత సులువుగా అర్థము కావు అని , అయినను 1 కొరింథి 14:2 ఎందుకనగా భాషలతో మాట్లాడు వాడు మనుష్యలతో కాదు ఎలోహింతో మాట్లాడును.ఈ వాక్యము ధిర్ఘముగా ఆలోచిస్తె పౌలు అ సంఘములో హెబ్రి గ్రీక్ తెలిసిన వారికి చెప్పుచున్నాడు.గాని అపోస్తలుల కార్యములో ఉన్న విషయమును కల్పటము లేదు. అక్కడ దాదాపుగా మన రెండు చేతులపై లెక్క పెట్టనంత ప్రజలు అనేక స్థలముల నుండి వచ్చిరి . వారందరు పెంతకోస్తు పండుగ ఆచరించుటకు వచ్చిరి.గనుక అన్య భాషతో మాట్లాడు వాడు యావేతో మాట్లాడు చున్నాడు. గ్రహించండి అందరు అక్కడ ఉండగా ఆ ఒక్కరితోనె ఎందుచేత మాట్లాడ దలచెను. జ్ఞాపకము నకు తెచ్చుకనండి 1కొరింథి. 14:22. భాషలు అన్య జనుల కొరకే.

మీరందరు భాషలతో మాటలాడవలెనని కోరుచున్నాను గాని మీరు ప్రవచంపవలెనని మరి వశేషముగా కోరుచున్నాను.....

ీ 1 కోరంథి. 14:5. ఈ వాక్యము యొక్క మూలము ప్రవచనము అనగా కేవలము భవిష్యత్తును చెప్పుట కంటే వాక్యము భోధంచుట ముఖ్యము. ఒకరు భాషలు మాట్లాడు చునంటే ఇంకొకరు దాని భావము చెప్పుట సాద్యమా? 1కొరంథి.14:9 అనగా పౌలు భావము ఈ వాక్యములో మీరు తెలుగులో మాట్లాడినచో ఎలాగు అర్థమవును అని .గమనించండి ఇక్కడ మాటలు అని అనుచున్నాడు చిత్ర విచిత్ర శబ్దములు కావు.

అన్య భషలు మాటలాడు జనుల ద్వారాను, పరజనుల పెదవుల ద్వారాను. ఈ జనులతో మాటలాడుదును. అప్పటికైనను వారు నా మాట వినకపోదురు అని ప్రభువు చెప్పుచున్నాడ ని దర్మ శాస్త్రములో వ్రాయబడి యున్నది కాబట్టి భాషలు విశ్వాసులకు కాదు, అవిశ్వాసులకే సూచకమై యున్నది. ప్రవచించుట అవిశ్వాసు లకు కాదు. విశ్వాసులకే సూచకమై యున్నది. 1కొరంథి 14:21 22.

ఇచ్చట మనము కనుగొనినది ఒక వేరు భష (నాలుక) ప్రవచింపు. పెంతకోస్తున సంబవించినది .ఇదే కొరింథి నందు జరుగుచుఉన్నదా?

వారికి వ్రాయుట ఒక్క ప్రత్యేక వషయము కొరకు వారు సరిపడి , వారి ఆలోచనలు క్రియలు సరిచూసుకొనవలెనని. 1 అద్యాయము నుండి 15వ అద్యాయము వరకు ఒక నూతన తలంపు వారిలో ఉద్భవించవలెనని . మనము ప్రశ్నించాల్సింది ఎందుకని? సమాదానము వారు సమస్యలో ఉన్నారు. పస్కాను ఆచరించు విషయములోను 11వ అద్యాయములో సరీ చేయబడెను . తిరిగి 7వ అద్యాయములో సమస్య పరిష్కారము తిరిగి 6వ అద్యాయమయలో వివాహము విషయములో హెచ్చరికలు.గనుక కొరింధి సంఘములో అనేక సమస్యలు ఉండినవి. గనుక వారును ఈ దినములలో ప్రజలు ఆత్మ ప్రవర్తన వలె వారు ఉండి ఉండవచ్చును . మాకే శక్తి ఉన్నది.మమ్మలనే చూడుము అని కొన్ని అద్భుతములు, ప్రవచనములు చేయుచు నుండిరి. ఏమి అర్థము కాకపోయినను అలాగుననా? అని అనే వారు ఉండిరి.

## భాషలు ఈ దినములకు సూచనా?

ఈ దినములలో అనేకులు భాషలు,ఆత్మను పొందినాము అంటారు. ఆలోచించండి వారికి ఒక్క ఆత్మ ఉన్నదని అందరి కన్నుల దృష్టి వారిపై కేంద్రికరించుకొనుదురు.

గనుక భషలు మాట్లాడితేనే అత్మను పొందినాము అను వారితో నేను చెప్పునది ఏమనగా, యాషువ ఆత్మను పొందినప్పుడు అతడు భాషలు మాట్లాడలేదు . బదులుగా సాత్విక పావురము వచ్చి యాషువపై వ్రాలెను. యోహాను 1:32.

ఇంకయు వివరించ వలెనంటే నాలుకలు విభజింపబడి వారిపై వ్రాలగా అపో.,2:3 మరియు గొప్ప శబ్దము బలమైన గాలి వీచి యుండెను. ఆలాగు ఎక్కడ సంభవించుచున్నది.

కొందరు పరిచారకులు వారి గుంపును ఎగిరిపించుచు గంతులు వేయుచు వారికి వ్యాయమము చేయిస్తు ఉంటారు ఆలాగున చేయవలెనని భోధిస్తారు.

ఈ విధముగా ఏమైనా చేస్తు మేము అత్మ పొందినాము అని అనుట న్యాయమా? ఈ ఆత్మ కేవలము భ్రమపర్చు ఆత్మ గాని నిజము కాదు. ఇక అద్భుతముల సంగతి ఏమిటి గ్రుడ్డి వారు చూస్తున్నారు కుంటివారు నడుచుచున్నారు.?

చాలా దినములు కాలేదు , ఒక్క ప్రసంగికుడు టి.వి లో భోద చేయుచూ అద్భుతములను ప్రదర్శించినాడు. ఒక్క మూగ
చిన్నవాని స్టేజ పైకి తెచ్చారు. అతడు తడ బడుచు మాట్లాడుచున్నాడు
వెంటనే ప్రసంగీకుడు అతని తలపై చేతులుంచి గొప్ప శబ్దముతో ప్రార్ధించి అతనిని వెనుకకు తోస్తుండగా వెనుక వారు పట్టుకొనుచు ఉండగా అతనికి మెల్లగా ఒక పదమును చెప్పమనుచుండెను . అతడు తడబడుచునే చెప్పుచుండగా అందరు కేకలు వేయుచు ఇది అద్భుతము అద ్భుతము అని కేకలు వేయ సాగిరి.అ బాలుని స్థితి మునుపు వలెనే ఉండగా అతనిని హల్లెలుయా అని పలుకు మన్నారు .అతడు పల్కుచుండగా అద్భుతము అద్భుతము అనుచు కేకలు వేసారు జనులు.అనేక దినములు కాలేదు ఈ ప్రసంగికుడు అత్యాచారములోను అబీచారములోను పట్టుబడెను.

## అద్భుతములు జరుగును

అద్భుతము జరిగితే ఏమిటి ? అనుకొనుదము.దృష్టి పొందిన, చెవిటి వాడు స్వస్తత నొందిన, యావేశక్తి ద్వారనే ఆయెను ఆదిలో అపొస్తలలు వారి మహిమ కొరకు స్టేజ్ పై చేయలేదు. యాషువ ఎవరి తలపై చేతులు ఉంచి లేక వారి నొసళ్ళపై చేతులుంచి వారిని వెనక్కు త్రోసిపుచ్చలేదు.

వాక్యమునకు బిన్నముగా ఉన్న ఎందుచేత అద్భుతములు జరుగుచున్నవి ?

మనకు తెలుసు సాతునును శక్తిమంతుడు మరియు తన శక్తి ద్వార అద్భుతములు చేయగలడు. 11థెసలో. 2:9 గాని అతడు స్వస్థపర్చగలడా ? అతడు నాశనకర్త గదా. మంచి ఎప్పుడు చేయడు ఎప్పుడు నాశనమే చ ేస్తాడు. అతడు స్వస్థత చేయజాలడు. ఈ క్రింది వచనములను పరిశీలించుదాము.

పదునెనిమిది యేండ్ల నుండి బలహీనపర్చి దయ్యము పట్టిన యొక స్త్రీ అచ్చట నుండెను. ఆమె నడుము వంగిపోయి ఎంత మాత్రమును చక్కగా నిలువబడ లేకుండెను. లూక 13:11

యాషువ చెప్పెను ఇదిగొ పదునెనిమిది ఏండ్ల నుండి సాతాను బందించిన అబ్రహాము కుమార్తెయైన యిమెను విశ్రాంతి దినముందు ఈ కట్ల నుండి విడిపింప దగదా ?

సాతాను మోసము చేయువాడు (ప్రకటన 12 :9) ఏ విధముగా నైన సరే వాస్తవము కావచ్చును సాతానువరికైన గుడ్డితనపు రోగము పుట్టించ వచ్చును. లేక ఇతర రోగములు కలుగ జేయవచ్చును తరువాత తన మహిమ కొరకు విడిచిపెట్టి మోసపుచ్చ వచ్చును.

ఈ విదముగా సంభవిచవచ్చును. నిజముగా ఈ పరిచారకులు స్వస్థపర్చజాలరు. పైన బాలుని సంగతి వలె ఇంక అనేక సాద్రుశ్యాలు కలవు. సాతాను మోసము చేయును. ఏ విధ ముగా నైనను దాని మోసములో పడకండి ఏమి సంభవించును అని యావే చెప్పుచున్నాడో వినెదము.

## ప్రవచనములో రెండు అర్థాలు

యావే అనేక పర్యాయాలు రెండు కార్యములు ప్రవచనములో తెలియజేయును. దానియేలు ప్రవచించిన "నాశం కర్తయైన హేయ వస్తువు"కొంత మేరకు నెరవేరెను 175 164 బి.సి. లో హెలినిస్టిక్ సిరియన్ రాజ్యమునకు రాజుగా ఉన్న అంటిమౌకన్ ఎపిసన్స్ యేలు కాలంలో అపవిత్ర విగ్రహము పరిశుద్ధ ఆలయములో పెట్టబడెను.

యూదులకు ఇది సంభవించునని తెలుసు. "యూదులు బాహటముగా నాశనకరమైన హేయ వస్తువు గూర్చి మాట్లాడిరి" గ్రీక్ సైనికులు మరియు అన్య ఆచారకులు ఆలయపు ఆవరణములో హేయ క్రియలు చేసిరి. పందులను అర్పణగా అర్పించిరి.సాక్షముల మద్యలో అనే పుస్తకము చార్లెస్ పియఫర్ చెప్పెను ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయ వస్తువు పరిశుద్ధ స్థలమందు నిలుచుట మీరు చూడగానే చదువువాడు గ్రహించును గాకా మత్తయి 24:15 ఆ దినములకు కొంత మేరకు నెరవేరినది అని తెలుసు. తిరిగి రెండవ మారును జరుగును అని తెలుసు.

ఈ దినములలో ఆలయపు ఆభరణములను సిద్ధమర్చు చున్నారు. యాజకులకు తర్ఫీదును ఇచ్చు చున్నారు. మరియు ఆలయ నిర్మాణము కొరకు ప్లాన్ యెరుషలేములో చేస్తు ఉన్నారు ఈ దినములలో నేను ఇచ్చు సలహ మనము ఇక సిద్ధపడాలి యాషువ ఇచ్చిన హెచ్చరిక మనకు ఈ దినముల వారికిని పైన ప్రవచనము వర్తించు చున్నది.

రెండు నెరవేర్పులు యెవేలు 2:28,32 మొదట , తరువాత అపోస్త. కా. 2వ అద్యాయములోను చూచుచున్నాము. అపో.కా. 2:17 21 .ఇంకొ వాక్యము దానియేలు గ్రంథములో చూడగలము. దానియేలు 12:1 "ఆ కాలమందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహ అదిపతి యగు మిఖాయేలు వచ్చును. అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని మా కాలము వరకు ఎన్నటికిని కలుగనంత ఆపద కలుగును. అయితే నీ జనులలో గ్రంథమందు దాఖలైన వారెవరో వారు తప్పించుకొందురు".

"పైన ఆకాశమందు మహత్కార్యములను క్రింద భూమి మీద సూచక క్రియలను రక్తమును అగ్ని పొగ ఆవిరిని కలుగ జేసెదను. ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహదినము రాకమునుపు సూర్యుడు చీకటిగాను చంద్రుడు రక్తముగాను మారుదురు.
అపో.కా. 2:19 20.

పై వచనము నెరవేర్పు మనము ఇంక చూడవలెను. ఈ రెండు వచనములు వాటి సంపూర్తిలో నెరవేర్పై ఉన్నది.

ఇప్పుడు గమనించండి అంత ఆత్మ సంపూర్తిలో వచ్చెనా, ఆత్మ పోయబడెనా అయితే అనేక వైద్యశాలలో ఎవరు ఉండరు. కుంటివారు మూగవారు అందరూ బాగుపడేవారు. స్వస్థత చెంది యుండేవారు.

మరి ఈ భావము లేఖనాలకు భిన్నముగా ఉన్నదా ? కాదు. మనము ఒకరి కొకరు ప్రార్థించు కొనవలెనా? అవును. ఎల్డర్ చేతులు ఉంచి ప్రార్థించాలా ? తప్పక ఆజ్ఞాపించిన పనిని నిరాకరించకూడదు . వాటి గూర్చి మనము హెచ్చరించబడినాము. రెండు ఆత్మలు ఈ దినములలో పని చేయుచున్నవి. సాతానుడు అద్భుతములు, ఆశ్చర్యములు చేయుచున్నాడు. యావే భక్తులకు కొంత మేరకు ఇవ్వబడును. ప్రజలు అప్పుడు బహుగా ఆశ్చర్యపడి యావే ప్రజలతో కలియుదురు.

"వారు క్రుంగిపోవు సమయమందు వారికి స్వల్ప సహాయము దొరుకును. అయితే అనేకులు ఇచ్చకపు మాటలు చెప్పి వారిని హత్తుకొందురు గాని.." .దానియేలు 11:34.

గనుక సత్య వాక్యమును వెంబడించు వారందరు ఈ అద్భుతములు చూసి మోసపోకుండ యావే తిన్నని మార్గములో వచ్చెదరని నిరీక్షించుచున్నాము.

## పరీక్షించుడి

మనము జాగ్రత వహించి ఆత్మను పరీక్షించవలెను."ప్రియులారా, అనేకులైన అబద్ద ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళి యున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆ యా ఆత్మలు ఎలోహిం సంబంధమైనవో కావో పరీక్షించుడి " యోహాను 4:1.

ఇంకయు యోహను గారు చెప్పునది చదువండి "యాషువ మెస్సయ శరీరధారియై వచ్చెనని ఏ ఆత్మ ఒప్పుకొనునో అది ఎలోహిం సంబంధమైనది. ఏ ఆత్మ యాషువను ఒప్పుకొనదో అది ఎలోహిం సంబంధమైనది కాదు. దీనిని బట్టియే ఎలోహిం ఆత్మను మీరెరుగుదురు. మెస్సయ విరోది ఆత్మ వచ్చునని మీరు వినిన సంగతి ఇదే. యిదివరకే అది లోకములో ఉన్నది యోహను 4:2,3 ఇది మనస్సున పెట్టి ఎందరో యాషువ నామమును ప్రకటించు చున్నారు.

అనేకులు ఉండరు చిన్న మందనే "చిన్న మందా భయపడకుడి మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రి కి ఇష్టమై యున్నది.". లుకా 12:32.

ఇంకయు శేషమే రక్షణ పొందుదురు. "మరియు ప్రభువు తన మాట సమాప్తము చేసి క్లుప్తపరిచి భూలోకమందు దానిని నెరవేర్చును గనుక ఇశ్రాయేలు కుమారులు సంఖ్య సముద్రపు ఇసుక వలె ఉండినను శేషమే రక్షింప బడునని".

యెషయా 10:22 ,23 రోమ 9:27.

ఆరు బిలియన్ మనుష్యులు ఈ లోకములో ఉండగా సుమారుగా 6,500 మాట్లాడు భాషలు ,2000 భాషలు ఇంక తక్కువలో 1000 భాషలు నమోదైనది.

వీటిలో పరిశుద్ధ నామము తండ్రి కుమారునిది ,ఎన్ని భాషలలో తర్జుమా చేయబడెను ?

పందొమ్మిదవ శతాబ్దములో లేఖనములు 68 భాషలలోనికి తర్జుమా చేయబడినది. ఈ దినాలలో 2,233 భాషలలో క్లుప్త బైబిలు ఉండగా 371 భాషలలో సంపూర్తి బైబిలు తర్జుమా చేయబడినది. క్రొత్త నిబంధన 960 భాషలలోను , బైబిలులోని కొన్ని భాగాలు 900 బాషలలోనికి తర్జుమా చేయబడెను. (biblesociety.org)

గనుక శేషమే రక్షణ నొందెదరు మత్తయి 20:16 యావే ఆత్మ భలముగా కుమ్మరింపబడు దినము రాబోతున్నది. అప్పుడు అనేక భాషల మాట్లాడినపుడు అవిశ్వాసులకు అద్భుత సూచనగా ఉండును. దానియేలు 11:34 చదువండి. ఎరుగని వారి వలె ఉండగా ఆ సమయమును గూర్చి మెలుకువగా, చురుకుగా సిద్దముగా ఉండెదము.

మరియు మీరు కాలము నెరిగి నిద్ర మేలుకొనువేళ అయినదని తెలుసుకొని, ఆలాగు చేయుడి. మనము విశ్వాసులమైనప్పటి కంటే ఇప్పుడు రక్షణ మనకు మరి సమీపముగా ఉన్నది. రోమ 13:11.

© 2007 Yahweh's Assembly in Yahshua
2963 County Road 233, Kingdom City , Missouri 65262
View us online at: www.YAIY.org
Call Toll Free: (877) 642-4101
Main Line : (573) 642-4100